www.aksharamtelugudaily.com
సుఫల
అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
శుక్రవారం, 3 మే 2024 పేజీలు : 4

# బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే.. బీజేపీకి ఓటు వేసినట్లే..

## బీజేపీకి బీఆర్ఎస్ బి టీం

- మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయం చేస్తున్న బిజెపి ప్రభుత్వం
- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ ముఖ్యనేతలు జైలు ఊచలు లెక్క పెట్టాల్సిందే
- బీజేపీకి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది ...
- కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా నేనున్నా మంత్రి పొంగులేటి
- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేద్దాం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ఊకంటి గోపాల్ రావు

4లో..





**బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే బీజేపీ కి ఓటు వేసినట్లేనని,** బీజేపీ కి బీఆర్ఎస్ బి టీం అని రాష్ట్ర రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం చుంచుపల్లి మండలం లోని ఎన్. కె నగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మాస్టర్ ఈకె విద్యాలయం ప్రాంగణంలో ఊకంటి గోపాల్ రావు అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ చేరికల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..... ఊకంటి గోపాల్ రావు , గడిపల్లి కవిత , వీరబాబు తదితర పాల్వంచ ,కొత్తగూడెం కు చెందిన ముఖ్య నేతలను మంత్రి పొంగులేటి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ తరుపున నా తరుపున స్వాగతం సుస్వాగతం అని ..మీకు ఏ కష్టం వచ్చినా మీవెంటనే నేనుంటానని హామీ ఇచ్చారు.
బీజేపీ పార్టీకి బీ పార్టీ అని ,
బీజేపీ బిఆర్ఎస్ లు రెండు కలిసి ఆడుతున్న డ్రామా అని కూతురు కవితను రక్షిం చుకునేందుకు బీజేపీ తో కేసీఆర్ డ్రామాలు ఆడుతున్నారని , నామ నాగేశ్వరరావును గెలిపిస్తే కేంద్రంలో మంత్రి పదవి లబిస్తుందని.. మొన్న ఖమ్మం రోడ్ షో లో కేసీఆర్ చెప్పిన మాటలు నిదర్శనమని , కాంగ్రెస్ వస్తే నీళ్లు ,కరెంట్ ఉండవు అన్న కేసీఆర్ ...మా పార్టీ అధికా రంలో వచ్చింది డిసెంబరులో వర్షాలు రావు కేసీఆర్ అంటూ ధ్వజమెత్తారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ ముఖ్యనేతలు జైలు ఊచలు లెక్కపెట్టాల్సిందే నని, కృష్ణ, గోదావరి నీటిని ఉపయోగించే విధానం తెలియక వర్షాల్లో వచ్చిన నీటిని సముద్రం పాలు చేసిన కేసీఆర్ ప్రభుత్వం కాంగ్రెస్ వస్తే నీళ్లు రావు అనడం అవివేకమని దుయ్యబట్టారు. జాతీయ పార్టీ పేరుతో ఔట్ డేటెడ్ నేతలను కొని అక్రమంగా సంపాదించినా డబ్బులను పక్క రాష్టాలలో జాతీయ పార్టీ పేరుతో నాయకులకు డబ్బులు పంచిన ఘనత కేసీఆర్ కె దక్కుతుందన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కరకాల్చి వాతలు పెట్టారని ,ఈసారి ఒక్క సిటు కూడా గెలవనివ్వమని అన్నారు. మీ అందరి ప్రేమాభిమానాలతో నేను ఈ స్థాయిలో ఉన్నానని... మీ వల్లే నేను రాష్ట్ర మంత్రి పదవిలో ఉన్నానన్నారు. మొన్న ఖమ్మం సభలో కేసీఆర్ చెప్పిన మాటలను బట్టి చూస్తే బిజెపి పార్టీతో లోపాయకారి ఒప్పందం ఉన్నట్లు తెలుస్తోందని, బీజేపీ పార్టీ మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ చేస్తుందని ,కాంగ్రెస్ వస్తే మంగళ సూత్రాలు లాక్కొని ఇంకో కులానికి పంచి పెడుతుంది అని రెచ్చగిట్టే ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. పాత కొత్త నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కొత్తగూడెం నియోజకవర్గంలో లక్ష కోట్ల మెజారిటీ సాధించే దిశగా ప్రతి ఒక్కరు పని చేయాలని సూచించారు.

● భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ అక్షరం న్యూస్

## ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి, రాజ్‌ఠాకూర్‌కు

# సింగరేణి చరిత్ర ఏం తెలుసు..?

- సింగరేణి కార్మికుల కోసం ఏం పోరాటాలు చేశారో చర్చకు సిద్ధమా..
- ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటున్నారు
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్..



**జ్యోతి నగర్ / పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** చలో చలో పేరు ఉన్న నాయకులు వివేక్ వెంకటస్వామి అని కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్రకు వస్తున్న విశేష ఆదరణ చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ కుట్రపూరితంగా ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేసిందని బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా గోదావరిఖని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తో కలసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్రను మాత్రమే ఆపగలుగుతారు కానీ ప్రజల్లో మీపై ఉన్న వ్యతిరేకతను ఎలా ఆపుతారని ప్రశ్నించారు. కేసీఆర్ బస్సు యాత్రను అడ్డుకోవడానికి చేసిన చర్యను ఆయన తీవ్రంగా ఖండించారు. చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నారని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు వివేక్ వెంకటస్వామి చేసింది ఏమీ లేదన్నారు.మీకు ఉన్నది

మిగతా2 లో..

## కేంద్ర బలగాల అధికారులతో..

# బ్రీఫింగ్ సెషన్

## బిఎస్ఎఫ్ సిఆర్‌పిఎఫ్ బలగల రాక



2లో..

**జ్యోతి నగర్ / పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో గురువారం సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ , రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) బ్రీఫింగ్ సెషన్ సమావేశాన్ని నిర్వహించారు.

# మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక బీఆర్ఎస్ నాయకులు

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 02 అక్షరం న్యూస్ :** రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డ్ సభ్యులు గురువారం పెద్ద ఎత్తున మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి చాంద్ పాషా, మాజీ సర్పంచ్ ఎరుకల బాపూరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరగా వారిని ఐటి , పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పార్టీ కండువాపీ పార్టీలోకి స్వాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ



గత 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీలో ఉండి ఏమి సాధించలేకపోయామని ఎలాంటి సంక్షేమ పథకాలు మాకు చేరలేదని కలత చెంది ప్రభుత్వం ఏర్పడి మూడు నెలల్లోనే ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో అనేక సంక్షేమ అభివృద్ధి పనులు చేస్తున్న దానికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ, మంత్రి శ్రీధర్ బాబు కోసం అహర్నిశలు కృషి వారి అడుగుజాడల్లో నడుచుకుంటామని ఎంపీ ఎలక్షన్లలో నాగపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి పనిచేసి మెజార్టీ తీసుకొస్తామని ప్రతిజ్ఞ చేశారు. పార్టీలో చేరిన నాయకులు తాజా మాజీ వార్డు సభ్యులు సట్ల రాజ్ కుమార్ గౌడ్,మాజీ ఎర్రం శంకర్ ముదిరాజ్,చింతం మహేందర్, పొనం శ్రీనివాస్ గౌడ్, ఎర్రం కుమార్ ముదిరాజ్, నిమ్మల చంటి,తిప్పని సతీష్, రవి, నేరెళ్ల సారయ్య గౌడ్. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మాజీ జడ్పిటిసి సభ్యులు వెళ్లే రామ్మూర్తి, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, ఎండి చాంద్ పాషా, మాజీ సర్పంచ్ , మండల పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న,ఎంపీపీ ఆ రెల్లి దేవక్క కొమురయ్య, ఎరుకల ప్రదీప్, పుప్పాల సంపత్, మాజీ సర్పంచ్ ఎల్లె రామ్మూర్తి తోట్ల ప్రసాద్ యాదవ్, ఆరెల్లి కొమురయ్య గౌడ్, సందల కుమార్, కలవల శంకర్, బీసీ సెల్ మండల నాయకులు బండారి సదానందం, పందుల సతీష్, పందుల సోమశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే బీజేపీకి ఓటు వేసినట్లే...

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంట్ ఎన్నికల్లో రామ సహాయం రఘురాం రెడ్డికి ఓటువేసిన నాకు వేసినట్లే నని, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం తమ ప్రాణాలను కోల్పోయారని, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

–పొంగులేటి శ్రీనివాసరెడ్డి నుంచి దూరమైన నాటి నుండి కంటినిండా కునుకు లేదు ఊకంటి గోపాల్ రావు

మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఊకంటి గోపాల్ రావు కొంత భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లోపొంగులేటి శ్రీనివాసరెడ్డి తో ఉండాల్సిన నేను ఏమైందో ఏమో చిరకాల రాజకీయ మిత్రులు మంత్రి శ్రీనివాస్‌రెడ్డి దూరమై తప్పు చేశానని ,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నుంచి దూరమై కంటినిండా కునుకు లేదని ,ఎన్నో రాత్రులు నిద్ర లేని రాత్రులు గడిపానని , జీవితాంతం శ్రీనన్న కోసం పని చేస్తానని ....తప్పును ఒప్పు కున్నానని , కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి గెలుపు కు అహర్నిశలు కృషి చేస్తానని , రామసహాయం మెజార్టీ తో గెలిపించే వరకు విశ్రమించనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, కోనేరు చిన్ని, తూళ్లూరు బ్రహ్మయ్య, ఎడవల్లి కృష్ణ, ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, పెద్దబాబు, తోటా దేవి ప్రసన్న, డాక్టర్ శంకర్ నాయక్, నాగ సీతారాములు, గడిపల్లి కవిత, బిందు చౌహన్, జేవిఎస్ చౌదరి, మండే వీర హనుమంతరావు, పిడమర్తి రవి, వీరబాబు,చీకటి కార్తిక్ , దుగ్గరాశి సతీష్, పరమేష్, అనిల్, మండల ఆమని, పిచ్చిరెడ్డి, పరమేష్ యాదవ్, కనకరాజు కొంచెం వెంకటేష్, గోరెబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి, రాజ్‌ఠాకూర్‌కు సింగరేణి చరిత్ర ఏం తెలుసు..

(మొదటి పేజీ తరువాయి)

చలో చలో పేరు మాత్రమే అని మక్కాన్ సింగ్ లాంటి వారు మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటున్నారని విమర్శించారు. అసలు వివేక్ కు రాజ్ ఠాగూర్ కు సింగరేణి చరిత్ర తెలుసా అని ప్రశ్నించారు. సినిమా మాదిరిగా డైలాగ్స్ కొడుతున్నారని పేర్కొన్నారు. గాలి మాటలు మాట్లాడి కార్మికులను ప్రజలను తప్పుదోవ పట్టిస్తే నమ్మే పరిస్థితిలో ఎవరూ లేరని తెలిపారు. కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదే అని అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే కార్పొరేట్ నాయకులకు ప్రజా సమస్యలు ఎలా తెలుస్తాయని అన్నారు. సింగరేణి కార్మికుల కోసం ప్రజా సమస్యలపై కొట్లాడి జైలుకు వెళ్లిన చరిత్ర నాది అని, పార్టీలు మారే చరిత్ర మీది అని ఎద్దేవ చేశారు. ఒకే ఇంట్లో మూడు రిజర్వేషన్లు ఎలా వాడుకుంటారని ప్రశ్నించారు. సింగరేణి కార్మికుల కోసం ఎన్నో పోరాటాలు చేసి నిరాహార దీక్షలు చేసి జైలుకు వెళ్లానని కార్మికుల కోసం మీరు ఏం పోరాటాలు చేశారో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో చర్చకు సిద్ధమ అని ప్రశ్నించారు. నాపై ఆరోపణలు చేస్తే సూర్యుడిపై ఉమ్మివేసినట్లే అన్నారు. అసలు కరోనా సమయంలో వివేక్ వెంకటస్వామి ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. సింగరేణి కార్మికుల కోసం ఉద్యమం చేసి ఇన్కమ్ టాక్స్ వేజ్ బోర్డు తదితర వాటిని అమలు చేశామన్నారు. గత ప్రభుత్వాలయంలో పోగొట్టిన సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించి ఎంతోమంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత కేసిఆర్ గారి పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల కోసం మీరు ఏం పోరాటాలు చేశారో.. నేను ఏం పోరాటాలు చేశాను గోదావరిఖని చౌరస్తాలో చర్చకు సిద్ధమ అని సవాల్ విసిరారు. మీ తండ్రి కేంద్ర మంత్రిగా పనిచేసినప్పుడు అంతర్గం సిమ్మింగ్ మిల్లును ఎందుకు ప్రారంభించ లేక పోయారన్నారు. కష్టంతో కూడుకున్నవాళ్లే సింగరేణి ఉద్యోగం చేస్తారన్నారు. అసలు కష్టమంటే ఏంటో వివేక్, రాజ్ ఠాకూర్ కు తెలుసా అని ప్రశ్నించారు. సింగరేణి కార్మికులకు 5వ వేజ్ బోర్డును అమలు చేయాలని 6 రోజులు సింగరేణి జిఎం ఆఫీస్ ముందు నిరాహారదీక్ష చేపట్టానన్నారు. తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికుల పాత్ర ఎంతో కీలకమని వారికి ఉద్యమ సమయంలో వేతనాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ దే అని అన్నారు. గతంలో లాభాల వాట 18 శాతం ఉంటే దానిని 30% పెంచామన్నారు. సింగరేణి కార్మికుల కోసం ఉచిత కరెంటుతో పాటు మహిళలకు ఉద్యోగ అవకాశాలను సింగరేణిలో కల్పించామన్నారు. దీంతోపాటు కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగ భద్రత, జీత భత్యాలు తదితర సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. ప్రజలకు నువ్వు చేసింది ఏంటో చెప్తావా అని వివేక్ ను ప్రశ్నించారు. పెద్దపల్లి నుండి కేంద్ర మంత్రిగా ఎదిగిన మీ తండ్రి ఇక్కడ ఎందుకు ఫ్యాక్టరీలు పెట్టి నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదన్నారు. చివరకు మీ తండ్రికి ఇష్టం లేని పార్టీలో కూడా చేరి తప్పులకు పాల్పడుతున్నావని విమర్శించారు. ఈ నెల 3వ రాత్రి 8 గంటలకు గోదావరిఖని చౌరస్తాలో జరిగే కేసీఆర్ రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

## కేంద్ర బలగాల అధికారులతో బ్రీఫింగ్ సెషన్

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన అన్ని విధుల్లో కేంద్ర బలగాలు రామగుండం కమిషనరేట్ పోలీసులతో కలిసి ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఎన్నికల తరువాత, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద, కౌంటింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా, ఓటర్ల కు భయాందోళనలకు అవకాశం లేకుండా తమ ఓటు హక్కు ను స్వేచ్ఛ గా వేయడం లో భరోసా కల్పించడం లో భాగంగా ఫ్లాగా మార్చ్, రూట్ మార్చ్, బందోబస్త్ లు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఎన్నికల రోజు, ఎన్నికల తరువాత బందోబస్త్ విధులు నిర్వర్తించాలని, ఎన్నికల రోజు %ూఔజు% పోలింగ్ స్టేషన్‌లు, క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో స్టాటిక్ బందోబస్త్ మరియు మిగతా ఫోర్స్ రూట్ బందోబస్త్ మరియు అత్యవసర పరిస్థితి సమయం లో విధులు నిర్వహించడం జరుగుతుంది అన్నారు., %ూూ% టీమ్స్ డ్యూటీ లు, %ూఔజు% ఏరియాలో ఏరియా డామినేషన్, కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్స్, విధుల గురించి వారికి వివరించారు మరియు కీలకమైన పాయింట్‌ల వద్ద సెంట్రల్ ఫోర్స్ సిబ్బందిని ఉంచడం జరుగుతుంది అన్నారు. కేంద్ర బలగల ఉండడానికి సరైన వసతి ఏర్పాట్లు చేయాలని, వారితో కలిసి పనిచేయాలని ఏసీపీలను ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వర్తించే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలి అని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల భద్రతలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ కు ఐదు అందులో (02) సీఆర్పీఎఫ్,(03) బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ కంపెనీ బలగాలు రాగా అందులో మొత్తం అధికారులు, సిబ్బంది 443 వచ్చారు. ఈ సమావేశం లో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., మంచిర్యాల డీసీపీ అశోక్ కుమార్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, సిఆర్పిఎఫ్ అడిషనల్ కమాండెంట్ ఏకే పాండే,పరమానంద్ యాదవ్, బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్లు డేవిడ్ లాల్ తనసిమ్మ, భరత్ సింగ్, స్వరూప్ సమంత, డిప్యూటీ కమాండెంట్లు రతన్ లాల్,, నరేష్ కె.ఆర్ షేరన్, ఏసీపీ లు పెద్దపల్లి జి. కృష్ణ,గోదావరిఖని ఏసీపీ రమేష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సురేంద్ర, మంచిర్యాల ఇన్స్పెక్టర్ బన్సీలాల్, బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలొద్దీన్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలి

**-కమాన్పూర్ కార్నర్ మీటింగ్లో దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ...**



**పెద్దపల్లి/ కమాన్పూర్/ మే2/ అక్షరం న్యూస్:** మండల కేంద్రంలో గురువారం జరిగిన కార్నర్ మీటింగ్లో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ గడ్డం వంశీ కృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. మానకొండూరు మాజీ ఏంఎల్ఏ ఆరేపెళ్ళి మోహన్ తో పాటుగా ఎ మీటింగులో పాల్గొన్న శ్రీధర్ బాబు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేకమైన అవినీతి పనులు జరిగాయని గట్టిగా గాలి వీస్తేనే కూలిపోఎటువంటి బ్రిడ్జిలను కట్టిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వందే అని, యువకుడైనటువంటి గడ్డం వంశీకృష్ణను గెలిపిస్తే యువతకు అనేక ఉపాధి అవకాశాలు కల్పిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ వస్తే మన యువత భవిష్యత్తు బాగుంటుందని అనుకున్నాం కానీ, తెలంగాణ కోసం కొట్లాడిన వారి పైనే గత ప్రబుత్వంలో కేసులు పెట్టడం జరిగందని, బిఆర్ఎస్ నాయకులు తెలంగాణని దోచుకున్నారని,ఓటు వేసి మీరంతా నన్ను ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైనాల రాజు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొలిపాక సుజాత, పిఎసిఎస్ అధ్యక్షుడు ఇనగంటి భాస్కరరావు, కోలేటి మారుతి, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీతోనే దేశ సమగ్రత, సుస్థిర పరిపాలన సాధ్యం

**- మోడీ నేతృత్వంలో ప్రపంచంలో మెటీగా భారత్**
**- పెద్దపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్**



**పెద్దపల్లి/ కమాన్పూర్/ మే2/ అక్షరం న్యూస్:** మండల కేంద్రంలో గురువారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఏంపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ రోడ్డు షో నిర్వహించారు. ఎస్బిఐ బ్యాంక్ నుండి ప్రారంభమైన రోడ్డు షో లో ప్రజలకు అభివాదం చేస్తూ బీజేపీ పార్టీ కమలం గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రపంచ దేశాల్లో మనదేశ కీర్తి ప్రతిష్టాలను పెంపొందించారని పదేళ్ల కాలంలో దేశంలోని పల్లెలు, పట్టణాలు ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నాయన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలోని మంథని ప్రాంతం బిడ్డనైనా నన్ను ఆశీర్వదించి ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతం సర్వతోముఖాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం నిరుపేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. మళ్ళీ ఈ సారీ కేంద్రంలో ఎన్డిఏ కూటమి 400 సీట్లు సాధించి బీజేపీ అధికారంలోకి రావడం మూడోసారి నరేంద్ర మోడీ దేశ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం తధ్యమన్నారు. అనంతరం ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబలి కేంద్రాన్ని సందర్శించి ప్రజలకు అంబలి పంపిణి చేశారు. ఈ సందర్భంగా వేసవిలో ప్రతి సంవత్సరం అంబలి కేంద్రం నిర్వహించడం అభినందనీయమని, శివాజీ యువసేన సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, నాయకులు చల్ల నారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు జంగపెల్లి అజయ్, సీనియర్ నాయకులు మచ్చగిరి రాము, మట్ట శంకర్, మల్లారపు అరుణ్ కుమార్, బర్ల సదయ్య లతో పాటు పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుంది?

**- వలసలతో కాంగ్రెస్ మునగడం ఖాయం?**

**- పార్లమెంట్ ఎన్నికలలో ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి బీఎస్పీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి : యెర్రా కామేష్**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.02/ అక్షరం న్యూస్:** గతంలో బీఆర్ఎస్ వ్యవహరించినట్టే కాంగ్రెస్ వలసలను ప్రోత్సహిస్తోందని, బీఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ పడుతుందని వలసలతో కాంగ్రెస్ మునగడం ఖాయమని బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి యెర్రా కామేష్ జోస్యం చెప్పారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమవేశంలో ఆయన మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజకీయాలలోకి వచ్చిన తర్వాత ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాలు కలుషితమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది నాయకులు గోడ మీద పిల్లుల్లా, చొక్కా మార్చినంత ఈజీగా పార్టీలు మారుతున్నారని , ఏపార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీ లోకి వెళ్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గెలిచాక వేరే పార్టీ వాళ్ళను కాంగ్రెస్ లో చేర్చేకొను అని మాట్లాడి పార్లమెంట్ ఎన్నికలు వచ్చేసరికి వలసలను ప్రోత్సహిస్తున్నాడని ఇది కాంగ్రెస్ పార్టీకే నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు. కొన్ని సంవత్సరాలుగా పతిపక్షంలో ఉంటే ఎన్ని ఒత్తిడిలు, ప్రలోభాలు ఎదురైనా నిరంతరం ప్రజా సమస్యలపై పోరడుతున్న తనకు ఎంపీ గా అవకాశం ఇవ్వాలని, ఈనెల 13వ తేదీన జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,బహుజన కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి, అసెంబ్లీ అధ్యక్షుడు అల్లకొండ శరత్, పట్టణ అధ్యక్షుడు వంగా రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న జీవితమే ఆదర్శం

**- రాజ్యాధికారం దిశగా పయనిద్దాం...**

**- గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్...**

**- కంఠమహేశ్వర విగ్రహ ప్రతిష్టాపనకు 20,116 రూ.భారి విరాళం అందజేత...**



**మహబూబాబాద్/కేసముద్రం/మే2/అక్షరం న్యూస్:** గౌడ జాతి కి సర్దార్ సర్వాయి పాపన్న జీవితమే ఆదర్శమని,అతని మార్గంలోనే రాజ్యాధికారం దిశగా పయనిద్దామని గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ అన్నారు.గురువారం నాడు కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం సొసైటీ అధ్యక్షులు పుట్ట ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కంఠమహేశ్వర విగ్రహ ప్రతిష్టాపన,కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన కంఠమహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం సమ్మిగౌడ్ మాట్లాడుతూ...మన కులమే మన బలగమని,అందరం ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చన్నారు.విగ్రహ ప్రతిష్టాపనకి తన బాధ్యతగా 20,116 రూ.విరాళంగా ఇచ్చానని తెలిపారు.గౌడ కులస్థులలో ఏ ఆపద వచ్చిన నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు.అనంతరం కేజీకేఎస్ అధ్యక్షులు పుట్ట ప్రభాకర్ మాట్లాడుతూ..గత 20సంవత్సరాలుగా కాట్రపల్లి సొసైటీకి అండ దండగ ఉంటూ ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ భరోసాగా సమ్మిగౌడ్ ఉంటున్నారని తెలిపారు.సమ్మి గౌడ్ దిన దిన అభివృద్ధి చెందాలని ఆకాక్షించారు.అనంతరం గీత కార్మికులు,యువత కలిసి చిలువేరు సమ్మయ్య గౌడ్ ను శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుర్ర బిక్షపతి, నల్లగొప్పుల సాయిలు,బుర్ర యాకయ్య,నల్లగొప్పుల వెంకన్న,నల్లగొప్పుల రాజేష్,పూజల సుధాకర్,గడ్డం శ్రీనివాస్,అనంతుల నాగరాజు,అనంతుల రాజు,మారగొని సైదులు,మారగోని వెంకన్న,చీకటి ప్రశాంత్,గంగాపురం కిరణ్,పూజల తరుణ్,గుణగంటి సతీష్,అనంతల సతీష్,వడ్లకొండ సుధాకర్,మారగోని నరేష్ లతో పాటు బీసి నాయకులు సామల నర్సయ్య,గండి వేరేందర్ గౌడ్,రాజా,కళాధర్ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమం

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి,డిసిసి అధికార ప్రతి నిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత**



**కరీంనగర్/ చిగురుమామిడి/మే 02(అక్షరం న్యూస్):** కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలనీ కోరుతూ, గురువారం చిగురుమామిడి మండలం రేకొండ గ్రామశాఖ అధ్యక్షుడు గాదెపాక సునీల్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి తో కలిసి డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత పాల్గొన్నారు. గ్రామంలోని ఉపాధి హామీ కూలీలను కలిసిన అనంతరం వారసంతలో గ్రామస్థులతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలు 10 ఏళ్ల నియంత పాలనకు, ప్రజాస్వామ్య పరిరక్షణ కూటమికి జరుగుతున్న అతి ముఖ్యమైన ఎన్నికలని, పది సంవత్సరాలనుండి కేంద్రంలో అధికారంలో ఉండి ఇచ్చిన హామీలు నెరవేర్చనీ బీజేపీ పార్టీని బొందపెట్టాలని కంది తిరుపతి రెడ్డి పిలుపునిచ్చారు. ఎంపీగా ఉండి ఈ ప్రాంత ప్రజల వద్దకు ఏనాడూ కూడా రాకుండా మన సమస్యలు పట్టించుకోకుండా మళ్ళీ ఏ మొఖం పెట్టుకొని వస్తున్నారు అని బీజేపీ నాయకులనీ అడగండని ఆయన అన్నారు. మొన్నటి ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటికి ఉచిత బస్సు, ఫ్రీ కరెంటు,500లకే సిలిండర్ అందజేస్తున్నామని, ఆగష్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తాం అని ముఖ్యమంత్రి చెప్పారు తప్పకుండా చేస్తాం అని కంది తిరుపతి రెడ్డి అన్నారు. ఆరు గ్యారంటీలతో పాటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పాంచ్ న్యాయ్ హామీలు అమలు చేస్తామని కంది తెలిపారు. డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత మాట్లాడుతూ బీజేపీ పాలనలో గ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్, వంట నూనె, కందిపప్పు లాంటి నిత్యావసర వస్తువుల మీద విపరీతమైన ధరలు పెంచారని ఆరోపించారు. చేనేత పరిశ్రమల నుండి కుటీర పరిశ్రమల వరకు అన్నింటి పై జీఎస్టీని విధించారని దాసరి ప్రవీణ్ నేత వివరించారు. చివరకు దేవుడిని పూజించడానికి ఉపయోగించే అగరబత్తీల పై కూడా జీఎస్టీని వదల్లేదన్నారు.

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బోయిని నరేష్, గ్రామశాఖ అధ్యక్షుడు గాదెపాక సునీల్, మాజీ ఉపసర్పంచ్ చాడ మహిపాల్ రెడ్డి, రొంటాల లావణ్య, పరుపాటి జయపాల్ రెడ్డి, పిట్టల వెంకటరాజయ్య, దుడ్డెల వెంకన్న, దొడ్ల రమణా రెడ్డి, వర్ణ కొండాల్ రెడ్డి, మున్న రాజు, చందవేని మల్లయ్య, సిద్ది రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పోలింగ్ విధులు నిర్వహించాలి

- పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా
- పోలింగ్ నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ అధికారులకు అందిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించిన సాధారణ పరిశీలకులు




**పెద్దపల్లి, ప్రతినిధి మే -02 అక్షరం న్యూస్:** భారత ఎన్నికల కమీషన్ జారీ చేసిన నిబంధనల ప్రకారం పకడ్బందీగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించాలని, అందుకు పూర్తిగా సన్నద్ధం కావాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా అన్నారు. గురువారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా పెద్దపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య ఆధ్వర్యంలో పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా మాట్లాడుతూ,లి మే 13న జరిగే పోలింగ్ ను విజయవంతం చేసేందుకు పోలింగ్ అధికారులు ఎన్నికల కమీషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై అవగాహన కలిగి, సమస్య ఉత్పన్నమైతే అనుసరించా ల్సిన విధి, విధానాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ అధికారులు ఉదయం మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ ఏజెంట్లు రాని పక్షంలో 15 నిమిషాలు వేచి చూసి తర్వాత మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు పోలింగ్ కేంద్రంలో నమోదవుతున్న పోలింగ్ శాతం వివరాలను అందజేయాలని, పోలింగ్ ముగిసే సమయంలో నిబంధనలను పాటిస్తూ అవసరమైన రిపోర్టులు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కావ్య గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) మే 2:** వరంగల్ లోకసభ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం మండల కేంద్రంతో పాటు మండలం లోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ నాయకులతో పాటు కార్యకర్తలు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సం దర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సంక్షేమ పాలన అందించే కాంగ్రెస్ పార్లమెంటు ఎన్నికలలో పట్టం కట్టాల్సిన అవశ్యకత గురించి వివరిస్తూ కడియం కావ్యను అత్యదిక మేజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, మేకల నరేందర్, మారజోడు రాంబాబు, కో లిపాక మల్లేష్, మాసన్ పల్లి లింగాజీ, పృధ్వి, రంగోజు ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆర్జేసి విద్యార్థులకు ఎన్‌సిసి "బి" సర్టిఫికేట్

**- అభినందించిన కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ**



**ఖమ్మం/ తల్లాడ మే 2 (అక్షరంన్యూస్):** ఖమ్మం ఆర్జేసి డిగ్రీ కళాశాల కు చెందిన విద్యార్థులు ఎన్.సి.సి."బి "సర్టిఫికెట్ అందుకు న్నారు. ఎన్.సి.సి .విభాగంలో అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి వివిధ పరీక్షల్లో విజయం సాదించినందుకు ఈ సర్టిఫికేట్లు లభించాయి.ఖమ్మం (11వ)తెలంగాణ బెటాలియన్ లో జరిగిన ప్రతిభా పరీక్షల్లోవిద్యార్థులు సర్టిఫికేట్లు సాధించారు.

కాగా సదరు విద్యార్దులను కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ గురువారం అభినందించారు.

ఈ సందర్భ%శీ%గా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు పరీక్షల్లో విజయం సాధించడం అభినందనీయం అన్నారు.పరీక్ష ల్లో విజయం సాధించడం ద్వారా ఆర్జేసి విద్యార్థులు క్రమ శిక్షణతో ఉంటారని నిరూపణ అయ్యిందని తెలిపారు.తమ కళాశాల లో విద్య తో పాటు విద్యార్థులకు ఎన్.సి.సి.వంటి వాటిలో శిక్షణ ఇస్తూ వారిని ఉత్తమ పౌరులు గా తీర్చిదిద్దడం తో పాటు వారు ఉన్నత శిఖరాలు అధిరోహించేలా యాజమాన్యం, అధ్యాపక బృందం కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఇదే ఒరవడి భవిష్యత్ లో నూ కొనసాగిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.లింగయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి , కళాశాల ఎన్.సీసీ. ఇంచార్జి గౌతమి పాల్గొన్నారు.

# దేశం బాగుపడాలంటే కార్మికుల శ్రమే కీలకం

**- కార్మికులకు ఆర్థిక భద్రత ఈ -శ్రమ్ కార్డు**

**- ఈ -శ్రమ్ పోర్టల్ లో నమోదైన కార్మికుడికి రూ.2 లక్షల ప్రమాదభిమా కవరేజ్**

**- బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్మికుల తో సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బీ జి. భానుమతి**




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.02 /అక్షరం న్యూస్‌బీ అసంఘటిత కార్మికులకు ఈ-శ్రమ్ కార్డు ఆర్థిక భద్రత కలిగిస్తుందని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, జి. భానుమతి అన్నారు. మేడే సందర్భంగ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హాలులో జరిగిన కార్మికుల తో సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి మాట్లాడుతూ ఈ-శ్రమ్ పోర్టల్ లో నమోదైన కార్మికుడి రూ.2 లక్షల ప్రమాదభిమా కవరేజ్ ఉంటుందని మరియు పోర్టల్ లో నమోదైన కార్మికుడు ప్రమాదానికి గురైతే , మరణం లేదా అంగవైకల్యం కలిగి ఉంటే ఈ బీమా పథకం కింద లక్ష రూపాయలకి అర్హులని తెలిపారు. దేశం బాగుపడాలంటే కార్మికుల శ్రమే కీలకం అని అన్నారు. ప్రతి పారిశ్రామికవేత్త విజయం వెనుక వేల మంది ఉద్యోగులు మరియు కార్మికుల కృషి ఉంటుందని అన్నారు. కార్మికులు 8 గంటల పనిదినం కోసం నిరసన తెలిపిన కార్మిక ఉద్యమ చరిత్రలో ఒక కీలక ఘట్టమని, విజయానికి గుర్తుగ మే 1 ను కార్మిక దినోత్సవంగ జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ, ఆర్థిక భద్రతతో పాటు అసంఘటిత కార్మికులకు ప్రభుత్వ పథకాలను కూడా పొందవచ్చని ఈ -శ్రమ్ కార్డు పొందిన కూలీలు దేశంలో ఎక్కడైనా ఉపాధి పొందటం సులభం అవుతుందఅని తెలిపారు. అసంఘటిత రంగంలో పనిచేసే పదహారు నుంచి 50 సంవత్సరాలు వయస్సు గల వారు ఎవరైనా ఈ కార్డు కోసం నమోదు చేసుకోవచ్చని మరియు నమోదు పూర్తిగా ఉచితమని తెలిపారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఊటుకూరు పురుషోత్తం రావు మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కోసం పోరాడి సాధించిన రోజే మేడే అని, వారికి కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ , డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, అసిస్టెంట్ కౌన్సిల్స్ నాగ శ్రవంతి, జ్యోతి విశ్వకర్మ, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు, బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గాజుల రామచందర్ , బండ్ల కృష్ణ, ఎన్ గోవిందా చారి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రఘురాంరెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలి

**- డిసిసిబి డైరెక్టర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల మల్లిబాబు యాదవ్**



**ఖమ్మం/ తల్లాడ మే 2 (అక్షరంన్యూస్):** కాంగ్రెస్ పార్టీ తో మాత్రమే కురుమ యాదవుల, బడుగు బలహీన వర్గాల సంక్షేమం అభివృద్ధి సాధ్యపడుతుందని, కాబట్టి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కురుమ యాదవుల సమావేశాలను ఉద్దేశించి డిసిసిబి డైరెక్టర్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం నాడు రఘునాథపాలెం, కూసుమంచి మండలాల యాదవ ప్రముఖుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఇప్పటివరకు బడుగు బలహీన వర్గాలు, దళితులు మైనారిటీలు ముఖ్యంగా కురుమ యాదవుల సంక్షేమం అభివృద్ధి జరిగిందంటే కాంగ్రెస్ పార్టీ పరిపాలన కాలంలో జరిగిందని, ఆ తర్వాత మాయమాటలతో నమ్మించి ఓట్లు వేయించుకున్న ప్రభుత్వాలు నమ్మకద్రోహం చేశాయని, ప్రజా సంక్షేమ పరిపాలనను తుంగలో తొక్కి కుటుంబ పాలనతో ఇష్టారీతిన వ్యవహరించి ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని, అప్పుల రాష్ట్రంగా మార్చారని ఘాటుగా విమర్శించారు. ఇందిరమ్మ పాలనలో ప్రతి రంగం అభివృద్ధి చెందిందని, కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో జీవితకాలం ప్రజలు మరిచిపోలేని పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, దానిలో భాగంగా కురుమ యాదవులని గుర్తించి, ఫెడరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్సీడీసీ ద్వారా మన ఖమ్మం జిల్లాకు కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, గొర్రెలకు మరియు గొర్రెల కాపరులకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి విజయం ఎప్పుడో ఖాయమైందని, రికార్డ్ స్థాయిలో మెజారిటీ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోన బోయిన పాపయ్య మందా నాగేశ్వరరావు, దొంత పైన ఉపేందర్ అంగడాల నరసింహారావు,బట్టు కోటేశ్వరరావు బాతుల సుధాకర్, మంద సురేష్ పురం గోపయ్య, కుర్రి మల్లయ్య కాట్రాల బిక్షం, కుర్రి ఐలేశ్వర్రావ్ అల్లిక రామకృష్ణ,పురం నాగేశ్వరరావు ఎర్రగడ్డ లింగయ్య, పురం రవి లోకేష్ ఇమ్మడి నానయ్య,పురం వెంకటేశ్వర్లు మారుతి రామారావు, మంద గోపి, పురం చంద్రయ్య, భారీ వీరభద్రం ఎర్రబోయిన వీరభద్రం,బాలిని శ్రీశైలం గడ్డం గంగయ్య పల్లెబోయిన శ్రీనివాస్, భారీ సురేషు చేబోలు మహేష్, దాసరి రమేష్ కాకర్ల రాంబాబు, ఎర్రబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఖమ్మంలో ఆర్ఆర్ఆర్ రోడ్ షో..

**- హాజరుకానున్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఎంపీ రేణుకా చౌదరి...**



**ఖమ్మం/ తల్లాడ మే 2 (అక్షరంన్యూస్):** ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి ఈనెల మూడవ తేదీన శుక్రవారం ఖమ్మం నగరంలో రోడ్ షో నిర్వహించనున్నారు. ఈ రోడ్ షోలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి తదితర ముఖ్యనేతలు పాల్గొంటారు. సాయంత్రం ఐదుగంటలకు మొదలయ్యే ఈరోడ్ షో జెడ్పీసెంటర్ మీదుగా బోనకల్ క్రాస్ రోడ్, ముస్తఫానగర్ నుంచి చర్చికాంపౌండ్ చేరుకుంటుంది. అక్కడ కార్నర్ మీటింగ్ నిర్వహిస్తారు. అనంతరం అక్కడ నుంచి శ్రీనివాసనగర్ అయ్యప్పస్వామి టెంపుల్ మీదుగా బోస్ బొమ్మ సెంటర్, రాజీవ్ చౌక్ నుంచి గాంధీచౌక్ చేరుకుటుంది. అక్కడ కార్నర్ మీటింగ్ నిర్వహిస్తారు. ఈ మేరకు టూర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

కన్యకా పరమేశ్వరి ఆలయలో

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి పూజలు..



**ఖమ్మం/తల్లాడ మే 2 ( అక్షరంన్యూస్) ఖమ్మం:** నగరంలోని గాంధీ చౌక్ ప్రాంతంలోని కన్యకా పరమేశ్వరి అమ్మ వారి ఆలయాన్ని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుల వేదాశీర్వాదం పొందారు. అనంతరం ఆర్యవైశ్య సమ్మేళనం లో మాట్లాడారు. అనేక మందికి ఉపాధి కల్పిస్తున్న వ్యాపార రంగానికి అండగా ఉంటామని అభయం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గా ప్రసాద్, సీనియర్ నాయకులు మద్దీనేని స్వర్ణ కుమారీ, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, నగర అధ్యక్షులు మహ్మద్ జావేద్, మహిళా జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నాయకులు కొప్పుల చంద్ర శేఖర్, ఆలయ నిర్వాహకులు మేళ్ళ చెర్వు వెంకటేశ్వర రావు, గోళ్ల భాస్కర్ రావు, బీసీసి. రావు, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బంది చెత్త సేకరణ కవర్ల పంపిణీ



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 02/ అక్షరం న్యూస్ :** ప్రజలు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చెత్త సేకరించే సిబ్బంది అప్రమత్తంగా పని చేయాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ అన్నారు. గురువారం చెత్త సేకరణ కార్మికులు, సూపర్వైజర్లకు చెత్త సేకరించేందుకు సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలంటే మనమే చొరవ తీసుకోవాలన్నారు. చెత్త సేకరించే సిబ్బంది ప్రతి రోజు ఉదయం రోడ్లపై అందుబాటులో ఉంటారని, చెత్తను వారికే ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.